
సాక్షి
గుంటూరు
ఆదివారం । 4 । జూన్ । 2023



సాగర్ నీటిమట్టం
విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 520.50 అడుగుల వద్ద ఉంది. ఇది 150.1900 టీఎంసీలకు సమానంగా ఉంది.



నిమ్మకాయల ధరలు
తెనాలిటౌన్: తెనాలి మార్కెట్‌యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.1700, గరిష్ట ధర రూ.3000, మోడల్ ధర రూ.2400 వరకు పలికింది.



నాగార్జునకొండ సందర్శన
విజయపురిసౌత్: నాగార్జునకొండను ఒడిశా హైకోర్టు న్యాయమూర్తి ఆర్‌కె పట్నాయక్ శనివారం కుటుంబ సమేతంగా సందర్శించారు. గైడ్ సత్య నారాయణ కొండ ప్రాముఖ్యతను వివరించారు.

న్యూస్‌రీల్

రేపటి నుంచి ఉర్దూ టీచర్లకు శిక్షణ

గుంటూరు ఎడ్యుకేషన్: ప్రభుత్వ ఉర్దూ పాఠశాలల్లో డీఎస్సీ–2018 ద్వారా నియమితులైన ఉర్దూ ఎస్జీటీలకు ఈనెల 5వ తేదీ నుంచి ఐదు రోజుల వృత్తి నైపుణ్యత శిక్షణ శిబిరం జరగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా మూడు ప్రభుత్వ డైట్‌లలో శిక్షణ శిబిరాలను నిర్వహించేందుకు పాఠశాల విద్యాశాఖ ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా ఉమ్మడి విజయనగరం, వైజాగ్, తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు చెందిన ఉపాధ్యాయులకు ప్రత్తిపాడు మండలం బోయపాలెంలోని డైట్ కళాశాలలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఉర్దూ, ఇంగ్లిష్, మ్యాథ్స్, ఈవీఎస్ సబ్జెక్టులతో పాటు విద్యాహక్కుచట్టం , ఎన్‌ఈపీ–2020, పాఠశాల విద్యాశాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలపై ఎంపిక చేసిన ఐదుగురు రీసోర్స్ పర్సన్లు శిక్షణ కల్పిస్తారు.

రేపటి నుంచి అతిసారపై అవగాహన

గుంటూరు మెడికల్: రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ నివాస్ ఆదేశాల మేరకు జిల్లాలో ఉధృత అతిసార నియంత్రణ పక్షోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు డీఎంహెచ్‌ఓ డాక్టర్ అమర్తలూరి శ్రావణ్‌బాబు తెలిపారు. జూన్ 5 నుంచి 17వ తేదీవరకు ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. అతిసార వ్యాధి సోకిన తర్వాత ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాలపై ప్రజలల్లో చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అతిసారను ఏవిధంగా కట్టడి చేయాలి, ఏవిధంగా చికిత్స అందించాలనే అంశాలపై పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు జిల్లా వ్యాధి నిరోధక టీకా అధికారి డాక్టర్ కె.వి.సుబ్బరాజు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించామన్నారు.

తెనాలిలో రైల్వే హెల్ప్‌డెస్క్ ఏర్పాటు



తెనాలిరూరల్: ఒడిశాలో జరిగిన ఘోర రైళ్ల ప్రమాదం నేపథ్యంలో రైల్వే శాఖ అప్రమత్తమైంది. ప్రమాదంలో అనేక మంది మృతి చెందగా వందలాది మంది క్షతగాత్రులయ్యారు. ఈ నేపథ్యంలో ప్రమాదం జరిగిన సమయంలో రైళ్లలో ప్రయాణిస్తున్న వారి వివరాలు తెలిపేందుకు రైల్వే స్టేషన్‌లలో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలోనే తెనాలి రైల్వే స్టేషన్‌లో శనివారం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. ఇందుకు ప్రత్యేకంగా 08644–227600 నంబరును కేటాయించారు. ప్రమాదానికి గురైన రైళ్లలో తెనాలి ప్రాంతానికి చెందిన వారెవరూ లేరని రైల్వే స్టేషన్ మేనేజర్ టీవీ రమణ తెలిపారు. తెనాలి స్టేషన్ స్టాప్ ఉన్న యశ్వంతపూర్, ఎక్స్‌ప్రెస్, హౌరా మెయిల్ రైళ్లు రద్దయ్యాయని చెప్పారు.

పోలీస్‌శాఖ హెల్ప్‌డెస్క్

నగరంపాలెం: ఒడిశాలో జరిగిన కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదం దృష్ట్యా ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు గుంటూరు జిల్లా ఎస్పీ కె.ఆరిఫ్‌హఫీజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు జిల్లాకు చెందిన ఎవరైనా ప్రయాణికులు ఉన్నట్లయితే వారి సమాచారం తెలుసుకునేందుకు హెల్ప్‌డెస్క్‌లో ఎస్‌ఐ స్థాయి అధికారిని నియమించినట్లు పేర్కొన్నారు. ఎస్‌ఐ మొబైల్‌ఫోన్ నంబర్ 8688831362ను సంప్రదించవచ్చని, 24/7 గంటలు అందుబాటులో ఉంటారని చెప్పారు. దీంతోపాటు గుంటూరు జిల్లా కంట్రోల్ రూం నంబర్ 8688831568 కూడా నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధువులకు సంబంధించి సమాచారం కోసం 8688831362, 8688831568 నంబర్లకు ప్రయాణికుడి ఫొటో, ఇతరత్రా వివరాలు వాట్సాప్ చేస్తే, వెంటనే తెలియజేస్తారని పేర్కొన్నారు. స్థానికంగా ఉండే ఏరియాల్లోని సమీప పోలీస్‌స్టేషన్లలోనూ బాధితుల వివరాలు తెలుసుకోవచ్చునని ఎస్పీ తెలిపారు.

వైద్య రంగంలో నవశకం

గత నాలుగేళ్లల్లో జిల్లా వైద్య రంగంలో సమూల మార్పులు

- ఆరోగ్య కేంద్రాల్లో సైతం స్పెషాలిటీ వైద్య సేవలు
- పెరిగిన వైద్యులు, సిబ్బంది పోస్టులు
- ఇంటి వద్దకే వైద్యసేవలు
- రూ.లక్షలు విలువ చేసే ఆపరేషన్లు ఉచితంగానే..



ఈ ఫొటోలో కనిపిస్తున్న వృద్ధుడి పేరు విట్టా వెంకటేశ్వర్లు. వయస్సు 70 సంవత్సరాలు. ప్రకాశం జిల్లా నందనవనం గ్రామానికి ఈయన నెలరోజులుగా కడుపునొప్పి, వాంతులు అవడం, ఊపిరి తీసుకునేందుకు ఇబ్బంది పడడం సమస్యలతో బాధపడుతున్నాడు. ఫిబ్రవరిలో గుంటూరు జీజీహెచ్‌లో అడ్మిట్ చేసుకుని ఆపరేషన్ చేశారు. ఆపరేషన్ చేస్తున్న సమయంలో సడన్‌గా గుండె ఆగిపోయింది. అప్రమత్తమైన జనరల్ సర్జన్ నేరుగా కడుపులో నుంచి చేతిని గుండెపైకి పంపించి మసాజ్ చేసి ఆగిన గుండెను కొట్టుకునేలా చేసి వృద్ధుడి ప్రాణాలు కాపాడారు. ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలు రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చడం వల్ల సుమారు రూ. 10 లక్షలు ఖరీదు చేసే అత్యాధునిక ఆపరేషన్‌లను ఉచితంగా చేస్తున్నామని వైద్యులు తెలిపారు.

గుంటూరు మెడికల్: గత ప్రభుత్వాల్లో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో సరిపడా వైద్యులు, వైద్య సిబ్బంది లేక మందులు కొరతతో రోగులు ఇబ్బంది పడేవారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించాక వైద్య రంగం రూపురేఖలు మార్చేశారు. ఈ ప్రభుత్వంలో జిల్లా వైద్య రంగంలో నవశకం ప్రారంభమైంది. ప్రస్తుతం ఉన్న వైద్య కళాశాల ఆధునికీకరణకు నిధులు ఇవ్వటమే కాకుండా ఉమ్మడి గుంటూరు జిల్లాకు రెండు వైద్య కళాశాలలు మంజూరుచేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుంది.



గుంటూరు నగరంలోని అర్బన్ పీహెచ్‌సీ



ఇటీవల జీజీహెచ్‌కు వచ్చిన వైద్య పరికరాలు

వైద్య కళాశాలలో నూతన అధ్యాయం..
75 ఏళ్ల చరిత్ర కలిగిన గుంటూరు వైద్య కళాశాలలో మొట్టమొదటిసారిగా కళాశాల ప్రిన్సిపాల్ పోస్టును అడిషనల్ డీఎంఈ పోస్టుగా అప్‌గ్రేడ్ చేశారు. గతంలో ఖాళీగా ఉన్న వైద్యులు, వైద్య సిబ్బంది పోస్టులను భర్తీ చేయటమే గాకుండా నూతనంగా వైద్యులు, వైద్య సిబ్బంది పోస్టులు మంజూరు చేశారు. ఒకేసారి 15 అసోసియేట్ ప్రొఫెసర్లు, 15 ప్రొఫెసర్లు, 31 అసిస్టెంట్ ప్రొఫెసర్లను నూతనంగా మంజూరు చేసి ప్రభుత్వం భర్తీ చేసింది. సుమారు 25 ఏళ్లకుపైగా ఖాళీగా ఉన్న 40 పారామెడికల్ పోస్టులను సైతం భర్తీ చేసింది. వైద్య కళాశాల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకేసారి 46 పీజీ సీట్లు, ఆరు సూపర్ స్పెషాలిటీ పీజీ సీట్లు మంజూరు చేసింది.

కోట్లాది రూపాయలతో వైద్య పరికరాలు...
గత ప్రభుత్వాల కాలంలో ఎలుకలు కరిచి పసికందు మరణించిన సంఘటన, సెల్‌ఫోన్ వెలుతురులో ఆపరేషన్లు చేసిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఎన్నడూలేని విధంగా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక రూ. కోట్ల విలువ చేసే వైద్య పరికరాలు ఆస్పత్రికి వచ్చాయి. పుట్టుకతో వినికిడి సమస్యలకు రూ.18 లక్షల ఖరీదు చేసే కాక్లియర్ ఆపరేషన్లు ఉచితంగా చేస్తున్నారు. రూ. 86 కోట్లతో 600 పడకలతో ఎంసీహెచ్ భవన నిర్మాణం జరుగుతోంది. జీజీహెచ్‌లో 1500 పడకలకు రూ. 3 కోట్లతో ఆక్సిజన్ సౌకర్యం , రూ. కోటి ఖరీదుచేసే ఆక్సిజన్ ప్లాంట్లను నాలుగు, ఒక్కొక్కటి రూ.3.5 లక్షల ఖరీదు చేసే 250 వెంటిలేటర్లు, ఇంకా అనేకమైనవి రూ.కోట్లు విలువ చేసే పరికరాలను నాలుగేళ్ల కాలంలో ప్రభుత్వం జీజీహెచ్‌కు అందజేసింది. ఆసుపత్రికి, వైద్య కళాశాలకు రూ.750 కోట్లకు పైగా నిధులు మంజూరు చేయడంతోపాటు, పలు నూతన భవనాల నిర్మాణాలకు సైతం ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పారా మెడికల్, నాల్గోతరగతి ఉద్యోగాలు 123, స్టాఫ్‌నర్సుల పోస్టులు 250 మంజూరు చేసి భర్తీచేసింది.



దుగ్గిరాలలో రోగి ఇంటికి వెళ్లి పరీక్షలు చేస్తున్న వైద్యులు, వైద్య సిబ్బంది

నాడు–నేడుతో అభివృద్ధి
గుంటూరు వైద్య కళాశాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నాడు–నేడులో భాగంగా రూ. 500 కోట్లు మంజూరు చేసింది. వీటితోపాటు, పీజీ సీట్లు పెంపు కోసం రూ.40.8 కోట్లు మంజూరు చేసింది. బాపట్ల వైద్య కళాశాల కోసం రూ.293 కోట్లు, పిడుగురాళ్ల దగ్గర వైద్య కళాశాల కోసం రూ. 500 కోట్లు, పీహెచ్‌సీల ఆధునీకరణ కోసం ఒక్కో పీహెచ్‌సీకి రూ.1.7 నుంచి రూ. 2 కోట్ల వరకు ప్రభుత్వం మంజూరు చేసింది.

పెరిగిన 104, 108 వాహనాలు
గతంలో 108 వాహనాలు 26 ఉండగా, నేడు 64కు ప్రభుత్వం పెంచింది. 104 వాహనాలు గతంలో 24 ఉండగా, నేడు 66కు ప్రభుత్వం పెంచింది.

ఫ్యామిలీ డాక్టర్‌తో ఇళ్ల వద్దకే వైద్య సేవలు..
దేశంలో ఎక్కడా లేని విధంగా మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఉమ్మడి గుంటూరుజిల్లాలో ఈ కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యులు, వైద్య సిబ్బంది మంచానికే పరిమితమై కదలలేని స్థితిలో ఉన్న రోగుల ఇళ్ల వద్దకు, ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్ చేయించుకున్నవారి ఇళ్లకు వెళ్లి ఉచితంగా వైద్య సేవలందిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2,36,939 మందికి ఫ్యామిలీ డాక్టర్ విధానంలో ఇళ్ల వద్దకు వెళ్లి వైద్య సేవలు అందించారు.

ఆరోగ్యశ్రీ ద్వారా లబ్ధి ఇలా..

సంవత్సరం	చికిత్స పొందిన రోగులు	ప్రభుత్వం చేసిన ఖర్చు (రూ.కోట్లలో)
2019–20	32,446	81.202
2020–21	40,594	108.178
2021–22	55,511	131.633
2022–23	71,574	160.531
2022–24 (ఏప్రిల్ వరకు)	9,077	19.762

ఆరోగ్య ఆసరా లబ్ధిపొందిన రోగులు ఇలా..

సంవత్సరం	రోగులు
2019–20	5,907
2020–21	15,174
2021–22	26,278
2022–23	37,863
2023–24	4,250

పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్ర వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు. ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రవ్యాప్తంగా 17 వైద్య కళాశాలలు ఒకేసారి ప్రారంభమవుతున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో నూతనంగా పల్నాడు, బాపట్లకు వైద్య కళాశాలలు మంజూరు చేయడమే కాకుండా, భవన నిర్మాణాలకు నిధులు కూడా ప్రభుత్వం అందజేసింది. ఫ్యామిలీ డాక్టర్ విధానం దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది.

– విడదల రజిని, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో స్పెషాలిటీ వైద్య సేవలు

పీహెచ్‌సీలను నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా రూ.కోట్లతో ఆధునీకరించారు. గతంలో ఖాళీగా ఉన్న వైద్యుల, నర్సుల పోస్టులు భర్తీ చేయడంతోపాటు ఒక్కో పీహెచ్‌సీకి ఇరువురు డాక్టర్లు, ముగ్గురు స్టాఫ్‌నర్సులను నియమించారు. రెగ్యులర్ వైద్యులు 49 మంది, కాంట్రాక్టు వైద్యులు 48 మంది, స్పెషాలిటీ వైద్యులు 20 మందిని, 286 మంది స్టాఫ్ నర్సులను, పారా మెడికల్, నాల్గోతరగతి ఉద్యోగులు 361 మందిని ప్రభుత్వం నియమించింది. గతంలో జిల్లావ్యాప్తంగా 32 పట్టణ ఆరోగ్య కేంద్రాలు ఉండగా, ప్రభుత్వం 50 నూతన ఆరోగ్య కేంద్రాలు మంజూరు చేసి వాటిని పట్టణ ఆరోగ్య కేంద్రాలుగా పేరు మార్చింది. అల్ట్రాసౌండ్ వైద్య పరికరాలను అర్బన్ పీహెచ్‌సీలకు మంజూరు చేసి ఆరోగ్య కేంద్రాల్లోనే గర్భిణులకు స్కానింగ్ పరీక్షలు ఉచితంగా ప్రభుత్వం చేయిస్తుంది.

వైభవం.. మహో కుంభాభిషేకం

- విశాఖ శారదా పీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి, స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామివార్ల చేతులమీదుగా నిర్వహణ
- పెదకాకాని శివాలయంలో ఆధ్యాత్మిక శోభ
- పూజల్లో పాల్గొన్న ఎంపీ ఆళ్ల, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, భక్తులు



అభిషేకం చేస్తున్న శ్రీస్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి, స్వాత్మానందేంద్ర స్వామి

పెదకాకాని: పెదకాకాని గ్రామంలోని గంగా భ్రమరాంబ మల్లేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల ఒకటో తేదీ నుంచి మూడు రోజులపాటు మహా కుంభాభిషేక పూజలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. చివరిరోజు శనివారం శ్రీ శారద పీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి, స్వాత్మానందేంద్రస్వామి సరస్వతి మహాస్వామి చేతుల మీదుగా పుష్కర అష్టబంధన మహా కుంభాభిషేకం శైవాగమశాస్త్రోక్త సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవాన్ని పురస్కరించుకుని పీఠాధిపతులు మూడు రోజులపాటు పెదకాకాని శివాలయంలో బస చేశారు. శ్రీశారద పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్రస్వామి సరస్వతి మహాస్వామి మాట్లాడుతూ పన్నెండేళ్లకు ఒకసారి జరిపించు మహా కుంభాభిషేకం పూజలలో పాల్గొనడం ద్వారా గత పాపాలు నశించి ఏడు తరాల పుణ్యం చేకూరుతుందని ఆగమశాస్త్రం చెబుతుందన్నారు. శిఖర ప్రతిష్ట అభిషేక జలాలు శిరస్సుపై చల్లి సంప్రోక్షణ చేయడం ద్వారా (శిరోగతాని పాపాని) సకల పాపాలు తొలగిపోయి మేలు జరుగుతుందన్నారు. శివాలయంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ సహాయ కమిషనర్ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి పూర్తిస్థాయి ఏర్పాట్లు చేపట్టారు. ఆలయంలో విశాఖ శ్రీ శారద పీఠాధిపతుల దివ్య హస్తాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం మంగళవాయిద్యాలు, వేదపారాయణం , నిత్య విధులు, ప్రాత రౌపాసనా హోమాలు, చతుర్థకాల హోమాలు, శేషహోమం, జయాది ప్రాయశ్చిత్తం, మహాపూర్ణాహుతి, యాత్రాదానం , కుంభోద్వాసన, మూల లింగ దేవ్యాది పరివార, విమాన బలిపీఠ, రాజగోపుర, శిఖర మహాకుంభాభిషేకాదులు దశ మహాదర్శనాలు, కపిల గోపూజ, మహహవిర్నివేదన, దీక్షావిసర్జన, యాజమానావభృందం, గురుపూజ, శివాచార్యపూజ, కుంభాభిషేక ఫల సమర్పణ, మహాదాశీర్వచనం నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు. సాయంత్రం 6 గంటలకు కల్యాణోత్సవం, గ్రామోత్సవం జరిగింది. అధికసంఖ్యలో భక్తులు విచ్చేసి భ్రమరాంబ మల్లేశ్వరస్వామివారి మహాకుంభాభిషేక మహోత్సవం తిలకించారు. రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య దంపతులు, దేవదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, విజయవాడ ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, గుంటూరు మేయర్ కావటి శివనాగమనోహర్‌నాయుడు తదితరులు శివాలయానికి చేరుకుని పీఠాధిపతుల ఆశీస్సులు అందుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఏసీ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, డీసీ ఈమని చంద్రశేఖరరెడ్డి, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అన్నసంతర్పణ జరిగింది.

ప్రారంభమైన గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు



పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు సూచనలు ఇస్తున్న జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి

గుంటూరు రూరల్: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలను శనివారం నిర్వహించారు. నగర శివారులోని పెదపలకలూరు రోడ్డులోగల విజ్ఞాన్ నిరులా మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన ఈ పరీక్షలకు పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. ముందుగా పరీక్షకు హాజరైన అభ్యర్థులను పూర్తిస్థాయిలో తనిఖీలు చేసి, హాల్ టికెట్లు, ఐడీ కార్డులను పరిశీలించి కేంద్రంలోనికి అనుమతించారు. పరీక్ష కేంద్రాల వద్ద అభ్యర్థులకు అవసరమైన తాగునీరు తదితర వసతులను నిర్వాహకులు ఏర్పాటుచేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను ఏర్పాటు చేశారు. 10వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. శనివారం జరిగిన పరీక్షకు 692 మంది అభ్యర్థులు హాజరుకావలిసి ఉండగా 545 మంది అభ్యర్థులు హాజరయ్యారని అధికారులు తెలిపారు.

పరీక్ష కేంద్రంలో ఎస్పీ తనిఖీలు...
విజ్ఞాన్ నిరుల కళాశాలలో శనివారం నుంచి ప్రారంభమైన గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్పీ ఆరిఫ్‌హఫీజ్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పరీక్ష కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్ష కేంద్రం పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. దూర ప్రాంతాల నుంచి పరీక్ష కేంద్రాలకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా తగిన ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. సౌత్ సబ్ డివిజన్ డీఎస్పీ మహబూబ్ బాషా, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ సుభాష్, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరసింహారావు, నల్లపాడు సీఐ శ్రీనివాసరావు, ట్రాఫిక్ సీఐ అక్కేశ్వరరావు ఇతర ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జేసీ...
గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్న విజ్ఞాన్ నిరులా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కళాశాలను జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి పరిశీలించారు. పరీక్ష తీరుతెన్నులపై చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.రాధికను అడిగి తెలుసుకున్నారు. ఏపీపీఎస్సీ నుంచి పరీక్ష నిర్వాహకులు అసిస్టెంట్ సెక్రటరీ వెంకటలక్ష్మి, సెక్షన్ అధికారులు రమణ, గిరిజ, పరీక్షల సమన్వయ అధికారి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో త్వరలో బైపాస్ సర్జరీలు



డాక్టర్ ప్రభావతితో మాట్లాడుతున్న డాక్టర్ గోఖలే

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్‌లో గుండెజబ్బుల రోగులకు బైపాస్ సర్జరీలు ఈనెలాఖరులోగా ప్రారంభిస్తామని సహృదయ ట్రస్టు నిర్వాహకులు, ప్రముఖ గుండె మార్పిడి శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ ఆళ్ల గోపాలకృష్ణ గోఖలే అన్నారు. ఈమేరకు శనివారం జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి, కార్డియో థొరాసిక్ సర్జన్‌లతో (సీటీఎస్) సమావేశమై బైపాస్ సర్జరీలు చేసేందుకు కావాల్సిన ఏర్పాట్ల గురించి చర్చించారు. ప్రభుత్వం గుండె ఆపరేషన్లు త్వరితగతిన చేయాలని తనకు సూచించిన నేపథ్యంలో ఆసుపత్రిలో ఉన్న వైద్య సౌకర్యాలు, వైద్య సిబ్బంది నైపుణ్యాల గురించి నివేదిక అందించాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గుంటూరుతోపాటు, రాష్ట్రంలోని పలు టీచింగ్ ఆసుపత్రుల్లో తాము బైపాస్ సర్జరీలు ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని డాక్టర్ గోఖలే వెల్లడించారు. ఈనెలాఖరులోపు గుంటూరు జీజీహెచ్‌లో సర్జరీలు చేస్తామన్నారు.

సజావుగా పింఛన్ల పంపిణీ



గుంటూరు రాజీవ్‌గాంధీ నగర్‌లో జయకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ యాసిన్

నెహ్రూనగర్: వైఎస్సార్ పెన్షన్ కానుకలో భాగంగా గుంటూరు జిల్లాలో వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు. గుంటూరు జిల్లాలో 96.45 శాతం పంపిణీ పూర్తయింది. జిల్లా వ్యాప్తంగా ఈ నెలలో 2,51,264 మంది లబ్ధిదారులు ఉండగా వారి కోసం ప్రభుత్వం రూ.69.02 కోట్లు కేటాయించింది. శనివారం సాయంత్రానికి 2,42,340 మంది లబ్ధిదారులకు రూ.66.57 కోట్ల నగదు అందజేశారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTOMOBILES

వ్యానులు కావలెను

■ కావలెను: మంచి కండీషన్‌లో ఉన్న TATA 407 వ్యానులు కావలెను. 2012-2013-2014-2015మోడల్స్ కలిగి నాలుగు చక్రాల టొల్లివ్యాన్ లేదా గూడు వ్యాన్ అయినను స్వంత వాడుకకు కావలెను. అమ్మకము చేయదలచిన వారు వెంటనే సంప్రదించండి. ✆ 94402 66029

DRIVING SCHOOL

■ గాంధీ డ్రైవింగ్ స్కూల్ నందు అనుభవం గల ఇన్‌స్ట్రక్టర్ చే స్త్రీ/పు॥ లకు కారు డ్రైవింగ్, స్త్రీలకు టూవీలర్ నేర్పించబడును. 5/1 బ్రాడీపేట, గుంటూరు ✆9297309612, 9347807270

EDUCATION

FREE COACHING

■ 10th, ఇంటర్, డిగ్రీ, బి.టెక్ చదివి 15 నుండి 35సం॥ల మధ్య స్త్రీలకు స్పోకెన్ ఇంగ్లీష్, DCA, DTP, టాలీ, C, జావా, పైథాన్ ఫ్రీగా నేర్పి జాబ్స్ ఇవ్వబడును. గుంటూరు. 8639024439

REAL ESTATE

■ గుంటూరు సిటీ మారుతినగర్‌లో 2000Sftతో ఫుల్‌ఫినిష్సింగ్ డ్యూప్లెక్స్ హౌస్ 98ల॥ మాత్రమే & నల్లపాడులో 123గ॥ స్థలంలోని ఇండివిడ్యువల్ హౌస్ 40ల॥ మాత్రమే. మరియు నల్లెపల్లి సిటీ పరిధిలో పేరుగుర్తుల్లో వెళ్ళే దారిలో మెయిన్ రోడ్‌కు 200మీ॥ దూరంలో 150గ॥ ప్లాటు 12ల॥ మాత్రమే. మరియు నరసరావుపేట పరిధిలోని హైవేకు 5KMదూరంలోని కుంకలగుంట గ్రామంలో ఊరికి దగ్గరగా 2.45 ఎకరాల పొలం కలదు. ఒక ఎకరం 30ల॥ మాత్రమే ✆9866960009

■ గుంటూరు నగరంలో రియల్‌ఎస్టేట్ మార్కెటింగ్ ద్వారా మంచి ఆదాయం సంపాదించే సువర్ణావకాశం. ✆8222967456

■ విజయవాడ & గుంటూరు గోరంట్ల, రెడ్డిపాలెం, కాజా, మంగళగిరి, పెద్దకాకాని మొదలగు గ్రామాలలోని ఇళ్ళ స్థలములు పొలములు ప్లాట్లు & జన చైతన్య ప్లాట్లు అ/కొ. 6281494079

■ గుంటూరు పరిసర ప్రాంతాలలో రోడ్డు పోటు ఉన్న ప్లాట్లు కొనబడును. మార్టిగేజ్‌లోన్స్,హౌస్ లోన్స్, హౌస్ ప్లాన్స్ ఇప్పించబడును. హౌస్ కన్‌స్ట్రక్షన్ కూడా చేయబడును ✆9848275714

■ గుంటూరు సిటీ, గోరంట్లలోని అంజలి కల్లు తరువ, లాం, చలపతి, సొసైటీ, అగతవరప్పాడు, రెడ్డిపాలెం,వెనిగండ్ల,కొత్తబైపాస్, ప్రైవేట్ వెంచర్స్ & జనచైతన్య ప్లాట్స్ అ/కొ॥ 9492770739

■ నరసరావుపేట మున్సిపాలిటీ దగ్గరలో DTCP అప్రూవల్ L.P.No : 09/2017/G ఓపెన్ ప్లాట్స్ సెంట్ 2లక్షలు మాత్రమే స్పాట్ రిజి, & సులభ వాయిదా పద్ధతి కలదు. 8827894789

■ గుంటూరులో అతి తక్కువ ధరకు అద్దె వచ్చు కమర్షియల్ ప్రాపర్టీస్ &అపార్ట్‌మెంట్స్ చాలా తక్కువ ధరకు ప్లాటులు కావలసినవారు హౌదరాబాదులో ప్లాట్స్ అమ్మదలచిన/కొనదలచిన సంప్ర॥ 9866666869

FLAT FOR SALE

■ గుంటూరు విద్యానగర్ 1వలైను స్ప్రెమ్ స్కూల్ దగ్గర శ్రీహరివాసం అపార్ట్‌మెంట్, 3BHK, 1825Sft (1530 కామన్ ఏరియా కాకుండా) పడమర ఫేస్ 4వ ఫ్లోర్ ప్లాట్ అమ్మకం. 9849094497

■ 3BHK Flat for Sale: full finished pine valley, annapurna nagar, 5th lane, inner ring road phase 2, guntur. 9908953999, 9966687481

■ గుంటూరు సాయిబాబా రోడ్, నార్నె టవర్స్ దగ్గర శ్రీ విష్ణు అపార్ట్‌మెంట్‌లో 2,400చ.అ.ల 3BHK ఫుల్ ఫర్నిష్డ్ ప్లాట్స్(తలుపులు, కిటికీలు మొత్తం టేక్ వుడ్ పాలిష్, ఏ.సి, గీజర్, చిమ్నీ, ఆక్వాగార్డ్, ఫ్యాన్స్, ప్రొఫైల్ లైట్స్ మొదలగు సదుపాయాలతో మొత్తం 5ఫ్లోర్లు, ఫ్లోర్‌కి ఒక్క ఫ్లాట్ మాత్రమే) అమ్మకమునకు కలవు. సంప్ర॥ 9848446754, 9848333996.

■ తెనాలి రైల్వేస్టేషన్ అతి సమీపంలో 3BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 9290088511

■ రెడీ టు ఆక్యుపై : గుజ్జనగుండ్ల డి-మార్ట్ దగ్గర, పలకలూరు రోడ్డు, రత్నగిరినగర్, 3వ లైన్, 2BHK(1180 sft),E/W ఫేసింగ్, ఫుల్‌ఫినిష్డ్ లగ్జరీ ప్లాట్స్, అంజనీ మూర్తి ఆర్కేడ్. 9885043899

■ పత్రిక నివాస్ : ఇన్నర్‌రింగ్ రోడ్డు రైల్వే గేటు దగ్గర అత్యంత నాణ్యతతో గార్డెన్ & వాటర్ ఫౌంటెన్‌తో 2 BHK ఫుల్ ఫినిష్ లగ్జరీ ప్లాట్స్ 38.50 L కే అమ్మబడును. 9848110543, 7093609070

■ గుంటూరు నల్లపాడురోడ్డు, సీతారామ్‌నగర్‌లో బిల్డర్స్ Mansion అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం.308, 2BHK, 1160 SFT ఉత్తరం ఫేసింగ్, కారు పార్కింగ్ గల ఫ్లాట్ అమ్మబడును✆9494308651

■ 1525 Sft 3 BHK Flat, East Facing with Car Parking, Dwaraka Nagar 1st Line, Guntur. Ph : 98661 81235

HOUSE FOR SALE

■ గుంటూరు, గోరంట్ల 85లక్షలకే 200చ॥గ॥ సొంత ఇల్లు 2bhk, 1400sft కారు పార్కింగ్ బ్యాంకు లోను కలదు. రిజిస్ట్రేషన్ & మున్సిపల్ ఫీజులు అదనం, బుకింగ్ కొరకు. 8502188948

■ గుంటూరులోని గౌతమి నగర్ 1వలైను నందు 452గజాలలోని 3ఫ్లోర్ బిల్డింగ్ 24గం॥లు వాటర్ అన్ని సౌకర్యములతో ఇల్లు అమ్మకమునకు కలదు. మ॥ 12గం॥ తరువాత సంప్ర॥ 9490055584

■ GNT శ్రీనివాసనగర్ 1వలైను, మెయిన్‌రోడ్ నందు వాస్తుగల ఇండివిడ్యువల్ హౌస్, 2 పోర్షన్లు, 3ఫ్లోర్స్, 150 Sq. Yards, Plot size 27x50, అద్దెలు-38000 వచ్చు బిల్డింగ్ అమ్మబడును✆8281532106, 8074205471

100 గజాల ఉత్తరం ఫేసింగ్ ఫుల్ ఫినిష్డ్ 2 BHK, G+1 కొత్త ఇల్లు అమ్మకమునకు కలదు. సాయికృష్ణనగర్ 2వ లైన్, IPD కాలనీ, గుంటూరు. 9110368407

■ గుంటూరు-నల్లపాడు-అంకిరెడ్డిపాలెం రోడ్‌లో సాయిబాబా గుడి దగ్గర మిర్చి అనుభవం కలిగిన బిల్డర్ చే 150, 170, 180 చ.గ.లలో ఇండిపెండెంట్ హౌస్,విల్లాస్ కట్టించి ఇవ్వబడును. 9848740080

■ హరిప్రియ గంగ కళ్ళ్యాణ్ గుంటూరు, గోరంట్ల నందు తూర్పు బజార్, దారి పాపయ్యనగర్ 1వలైను లో 120గజాలలో ఇండిపెండెంట్ ఇల్లు పడమర ఫేసింగ్ అమ్మకమునకు కలదు. మున్సిపల్ వాటర్ సదుపాయం కలదు. సంప్ర॥ 9848557213

■ స్వంతింటి అడ్రస్ కోసం వెతికి వెతికి అలసి పోయారా? గుంటూరు ఉత్తర దిశలో గోర్లపాలెం దగ్గర 150, 200, 300 చ.గ.లలో సింప్లెక్స్, డూప్లెక్స్, ట్రిప్లెక్స్ హౌసెస్ కట్టించి ఇవ్వబడును. 8341183101

■ గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో యస్బీగ్లోబల్ స్కూలు దగ్గరలో 144 చ.గ. ఇండిపెండెంట్ ఇల్లు, ఖాళీ స్థలములు అమ్మకమునకు కలవు. 7396704509, 7989688751

LAND FOR SALE

■ పంట కాల్వ & ఇళ్ళు ఆనుకొని ఫ్లిన్స్‌రాజు ఇండస్ట్రీస్ & ఫామ్‌హౌస్ నిర్మాణానికి అనుకూలంగా పొన్నూరు రోడ్డులో పొలాలు, ప్లాట్లు, స్థలాలు, అమ్మకానికి కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ అర్హుడ్రి✆8688139502, 9494238798

■ పల్నాడు జిల్లా, మాచర్ల మండలం రాయవరం గ్రామంలో 1.40 సెంట్లు పంపుల బావి దగ్గర పొలం అమ్మబడును సంప్ర॥ ✆9441214408

■ ప్రకాశం జిల్లా త్రిపురాంతకమునందు 10 ఎకరముల భూమి అమ్మబడును. కావలసిన వారు సంప్రదించగలరు. Cell No: 9849849311.

AGRI LAND FOR SALE

■ గుంటూరు - నరసరావుపేట రోడ్ ఫేసింగ్‌తో వేమూలూరిపాడు గ్రామం వద్ద 3 ఎకరాల 33 సెంట్లు క్రషర్ పెట్టిన పొలం అమ్మబడును✆9030116616

PLOT FOR SALE

■ గ్రీన్ గోల్డ్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ వారి నూతన వెంచర్ నందు అతి తక్కువ ధరకే ఓపెన్ ప్లాట్స్ కలవు. ప్రారంభ ధర చ॥గ॥ 2999 వెంచర్ నందు 30అ॥ రోడ్లుకలవు ✆ 9393097999, 6300801289

■ గుంటూరు, సంపత్‌నగర్, అప్పడాల కంపెనీకి దగ్గరలో తూర్పు మెయిన్ రోడ్ ఫేసింగ్‌లో 48x57 కొలతలు కలిగిన 300చ.గ ఖాళీ స్థలం అమ్మబడును. నో బ్రోకర్స్. సంప్ర॥ 9848918208

■ గుంటూరు, బ్రాడీపేట 4/21 లైన్‌లో 800 గజాలు పడమర ఫేసింగ్ గల స్థలం మరియు పుల్లడిగుంటలో ఎ 5.86 సెంట్లు గల స్థలం అమ్మకం కలదు. 9440261016

■ గుంటూరు సమీప వెంగళాయపాలెం మెయిన్ రోడ్డుకు అర కిలోమీటర్ దూరంలో అభినందన శ్రీ శైలం కాలనీ రోడ్‌కి 504చ॥గ॥ స్థలం అమ్మబడును. 9052365959

■ గుంటూరు చుట్టుగుంట నుండి హైటెక్ వైపు వెళ్ళు 80 అడుగుల VIPమెయిన్‌రోడ్డు Bosemu ఎదురు తక్షణమే ఇంటి నిర్మాణమునకు అనువైన 171చ॥గ॥ (56.90x27.06) ఉత్తరఫేసింగ్ స్థలము అమ్మకమునకు కలదు✆9848590024

■ వినుకొండ హైవేను ఆనుకొని ఉన్న శ్రీ భ్రమర జనిత్ సిటీ, 150ఎకరాల DTCP మెగా గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్‌లో తూర్పు మరియు తూర్పు-ఉత్తరం ఫేసింగ్‌లో రీసేల్ ఓపెన్ ప్లాట్లు రీజనబుల్ ధరలో అమ్మకమునకు కలవు. 9949170170

■ గుంటూరు చుట్టుగుంట కోదండరామయ్యనగర్ 3వలైను దక్షిణం ఫేసింగ్ 250 చ॥గ॥(45x50) స్థలము అమ్మకమునకు కలదు. తక్షణమే ఇల్లు కట్టుకునే విధంగా ఉన్నది✆9494800279

■ తెనాలి మండలం, ఎరుకలపూడి గ్రామములో 11 సెంట్లు ఈస్ట్ ఫేసింగ్ మరియు 60 సెంట్లు ఈస్ట్ ఫేసింగ్ గల ప్లాట్లు అమ్మబడును. Contact: 98496 17006, 94932 01145

■ మెడికల్ కాలేజ్ హాస్టల్ పక్కన ముత్యాల్ రెడ్డి నగర్ ఎదురుగా ఇళ్ల స్థలాలు అమ్మకానికి, ఫోన్ : 8074212919

■ గుంటూర్ మిర్చి యార్డ్ దగ్గర "శ్రీరామ్ నగర్" మెయిన్ రోడ్ ఆనుకొని 450చ॥గ॥ (40X100) ఉత్తరం దక్షిణం గల కమర్షియల్ స్థలం అమ్మకం. సంప్ర: 8397176089.

TOLET COMMERCIAL

■ గుంటూరు-అమరావతి మెయిన్‌రోడ్ ఫేసింగ్‌లో ఆంజనేయ స్వామి గుడి దగ్గర 685చ.అ. కమర్షియల్ ప్రిమిసెస్ అద్దెకు ఇవ్వబడును. ఆఫీసులకు, బ్యాంకులకు అనుకూలం. 9848722098, 9705496465

■ గుంటూరు కొత్తపేట 1వలైను దాక్టర్స్ ప్లాజా ఎదురుగా గల బిల్డింగ్‌లోని 1వ ఫ్లోర్ (2500Sft) క్లినిక్స్, హాస్పిటల్స్‌కి అద్దె/లీజుకు కలదు. 9885362138, 9966877860

■ గుంటూరు లక్ష్మీపురం CMR షాపింగ్ మాల్ వెనుకరోడ్డులో 2000 Sft 1వ ఫ్లోర్+ 500 Sft గ్రౌండ్ ఫ్లోర్ ఆఫీసులకు, హాస్టల్స్‌కి అద్దెకు ఇవ్వబడును✆9849958001

■ For Offices & Banks in 2000 Sft Amaravathi road, Nagaralu, 1st line, Guntur. 6 rooms + hall, car parking, north face✆9248488559, 9294403822

■ Commercial Floor (First Floor) North East 1800 / 900 SFT 14/1 arundelpet , Guntur , Contact: 9182092534

LEASE / RENT

■ గుంటూరు నాజ్‌సెంటర్ నందు అన్ని సౌకర్యములు గల 10000 Sft కలిగిన హాస్పిటల్ లీజుకు/అద్దెకు ఇవ్వబడును. Cont ✆9052191411

LEASE / SALE

■ తెనాలి బుర్రిపాలెం రోడ్‌లో గుప్తా కాలేజి వద్ద 1 ఎకరం విస్తీర్ణంలో నెలకొల్పబడిన మనోప్రకాష్ మానసిక చికిత్సాలయం మొత్తంగా విడివిడిగా అమ్మకం/అద్దెకు. 9440220551, 8500514024

SERVICES

■ కేవలం నెలకు 329/- రూ॥ లకే BSNL ఫైబర్ నెట్ కనెక్షన్ తెనాలి వారికి సంప్ర॥ 9290088511

BUSINESS OFFER

■ స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టకొని నెలకు లక్ష రూపాయలు సంపాదించుకొనే అద్భుత మైన అవకాశం. Experts చేత Trading Support ఇవ్వబడును. ఫోన్ 7013168624

AGRI BUSINESS

■ ముత్యాల పెంపకం, స్పైరులీనా పెంపకంపై గవర్నమెంట్ వారి ఆధ్వర్యంలో ట్రైనింగ్ ఇవ్వబడును. సంప్ర॥ ✆ 93468 61639

BOREWELLS

■ విజయబోర్‌వెల్స్: 4-1/2, 6-1/2, 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. సంప్ర॥ హరిహరమహల్ ఎదురుగా LVRక్లబ్‌ప్రక్కన,GNT.9888222717,9848183887

HEALTH CARE

■ రవి కార్డియాక్ & డయాబెటిక్ కేర్ సెంటర్, పొన్నూరు. గుండెజబ్బులు, జ్వరము, పురుగుమందు, పాముకాటు, స్త్రీల సమస్యలు, I.C.U, వెంటిలేటర్స్, Echo ఫార్మసీ, ల్యాబ్, OP ఉ॥ 8 గం॥ నుండి కార్డియాలజీ OP సోమ, బుధ, శుక్ర. 7207370180, Ambulance: 9704005005

PEST CONTROL

■ చెదపురుగులు, బొద్దింకల నివారణ. 5 సం॥ గ్యారంటీ ANISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నంబజార్, గుంటూరు. ఫోన్ 8978672824, 9848131213

WANTED

■ Wanted Lady Teachers to teach nursery to V class all subjects & 6th to 10th Telugu and 6th to 10th Maths subjects✆9052583553

■ Wanted ICU Nursing staff, GNM, ANM Male Nursing Staff, Female Pharmacy 2-3y Exp. ✆9030213662, 9848992600

■ Wanted Sales Executives. Apartment flats, villas at Reddypalem, near Chaitanya school, 1st phase, inner ring road, ✆9492064649

■ తెనాలి అమెజాన్ ఆఫీస్ నందు పని చేయుటకు టూవీలర్ కలిగిన డెలివరీ బాయ్స్ కావలెను. జీ:20000-25000 సంప్ర॥✆9110590535,7386214432

■ ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీలో నిరుద్యోగులకి వ్యాపారస్తులకు, గృహిణులకు, రిటైర్డ్ ఉద్యోగస్తులకు మంచి ఆదాయాన్ని పొందే గొప్ప సువర్ణ అవకాశం✆7981800194

■ Wanted Teachers for all classes LKG to 10th class. Cont:Viswa Janani Public School, 6/1, Sangadigunta, Indira Colony, GNT ✆8555893767

■ Wanted Credit Card Collection executives with DRA or non DRA for Guntur local & non local ✆8309972379, 7878408408

■ గుంటూరు పట్టణంలోని ప్రముఖ ఐస్ & కూల్ డ్రింక్ షాపు నందు పనిచేయుటకు అనుభవం గల యువతీయువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం✆9441121025, 9866132826

■ మంగళగిరిలోని విజయ్ మార్కెటింగ్ నందు పనిచేయుటకు యువతీ/ యువకులు కావలెను. మంచి జీతం + ఉచిత వసతి + భోజనం✆7382712318

■ తాడికొండ ఊరి ముందు గల HPCCపెట్రోల్ బంక్‌నందు పనిచేయుటకు పంప్‌బాయ్స్ లేదా గరల్స్ కావలెను. పార్ట్‌టైమ్/ఫుల్‌టైమ్ ఆకర్షణీయమైన జీతం✆9849818995,9888000756

■ వాచ్‌మెన్ ఆయా కావలెను. శ్యామలానగర్‌లోని డాక్టర్‌గారి ఇంటి దగ్గర పనిచేయుటకు భర్త వాచ్‌మెన్‌గా భార్య ఆయాగా కావలెను. ఉచిత వసతి కలదు. యగ్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరు. సం॥ 8898281363, 9618955448

■ ఇంటర్‌నెట్ షాపు నందు ఫుల్‌టైం, పార్ట్ టైం పనిచేయుటకు అనుభవం కలిగిన యువతి, యువకులు కావలెను. నాజ్ సెంటర్, గుంటూరు సెల్ : 9885018881

■ గుంటూరు లక్ష్మీపురంలో గల ఇంటర్నెట్ సెంటర్‌లో పార్ట్ టైం లేదా ఫుల్ టైం పనిచేయుటకు అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. గుంటూరు-2లో నివసించే వారికి ప్రాధాన్యత. 8309115723

■ గుంటూరు అమ్మ ప్రాణదానం గ్యాస్ట్రో అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పనిచేయుటకు ఏఎన్ఎం, జీఎన్ఎం, నర్సులు, కాంపౌండర్లు, బి.ఫార్మసీ, డి.ఫార్మసీ చదివిన వారు కావలెను. 9573399635

■ కేర్ టేకర్స్ కావలెను. గుంటూరులో మా ఇంట్లో నే ఉండి పెద్ద వయస్సుగల మగ వారికి ఇంటి వద్ద మరియు ఆఫీసు వద్ద బాగోగులు చూసుకొనుటకు ఏ బాదరబందీ లేని మగవారు మాత్రమే కావలెను. జీతం: 12,000/- మరియు బోనస్: 40,000/- కనీసం 10వ తరగతి చదివి ఉండవలెను. భోజనం వసతి కల్పించబడును. వివరములకు 9010298252, ఫోన్ నెంబరును సంప్రదించగలరు.

■ బిజినెస్ మేనేజర్స్/ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. డిగ్రీ, తెలుగు, ఇంగ్లీష్ బాషలపై నైపుణ్యం, 5సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం గలవారు రెజ్యూములను hoadvtjobs@gmail.com కు పంపగలరు.

■ Wanted Full Time Accountant Experienced Person Should know Hindi and English. Chowtra, Guntur. Contact: 9160607468, 9441547482

■ Wanted Managers Salary 20,000/- Qua: Any Degree Pass & Computer knowledge. Cont: Chinnari lokam Show Room, Guntur. 6300435839

■ Wanted Full Time & Part Time Mother Teachers, Helping Teachers, Care Takers, Tiny Tots School, 4th Lane Brundavan Gardens & Mahatma Gandhi, Inner Ring Road, Guntur. 9491475531, 8332834129, 0863-2235129

■ తెనాలి రైల్వేస్టేషన్ నందు గల పార్కింగ్ స్టాండ్ నందు పనిచేయుటకు వర్కర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం సంప్రదించండి. 9491329805

■ Female Receptionist with English and Urdu Speaking Salary 12k-15k, for work Details Call: 8500053090, 8985689991

■ Wanted Teachers 6 to 10th all Subjects, Computer Operator, Drawing, Receptionist and PET. Sumedha High School, Guntur-4. 9440884154

■ Wanted Lady Teachers to teach III to VII all (subjects) also wanted drawing, Lady PET Teachers Cont:GKR High school, Pattabhipuram, 1st line✆8897682399

■ A Leading Spices Export organisation in Guntur looking for male accountants with min 4 years exp. in Tally, GST & TDS. Send your resumes to canvenkataramanareddy@gmail.com ✆8550249146

■ గుంటూరు సిటీ పరిధిలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8గం॥ డ్యూటీ/28రో॥ అ: 10th పాస్, PF & ESI, జీ: 12,000/-, సెక్యూరిటీ మేనేజర్. సంప్ర॥ 9398094911, 7416323730

■ తెనాలిలోని ప్రముఖ ఎలక్ట్రికల్ షాపు నందు పనిచేయుటకు గుమస్తాలు కావలెను. అనుభవము బట్టి మంచి జీతం ఇవ్వబడును. సంప్రదించండి. 8639636855

■ తెనాలిలోని శ్రీవత్స సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు పనిచేయుటకు 3-5ఏళ్ల అనుభవం కలిగిన ICU స్టాఫ్, GNM & B.Sc నర్సింగ్ స్టాఫ్ & ఆర్థోపెడిక్ థియేటర్ అనుభవం కలిగిన OT టెక్నీషియన్ కావలెను. 8500188108, 9110301856

■ తెనాలిలోని ప్రముఖ కాలేజి హాస్టల్‌లో గర్ల్స్‌కు లేడీస్ ఇంచార్జ్ & బాయ్స్‌కు జెంట్ ఇంచార్జ్‌లు వేర్వేరుగా కావలెను. ఆసక్తిగల వారు సం॥ వైష్ణవి Jr. కాలేజ్, తెనాలి. 9290789284

■ మీకు వీడియో ఎడిటింగ్ మీద ఆసక్తి ఉందా! శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పించబడును. అనుభవం గల వారికి ఉద్యోగం కలదు. స్త్రీలకు ప్రాధాన్యత✆9912325893, 8465078567

■ కార్‌డ్రైవర్ కావలెను. అనుభవం కల్గిన వారికి ప్రాధాన్యత. పనిచేయవలసిన ప్రదేశము గుంటూరు. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. 97694 34567, సంప్రదించు వేళలు 10 AM to 6 PM

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్‌టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం॥ 15000-ఇన్సెంటివ్స్. ఫ్రీ బుకింగ్ కొరకు 8341371684

■ షోరూమ్‌లో పనిచేయుటకు స్టాఫ్ కావలెను. జీతం:12000-15000/-అర్హత:10th పాస్, వయసు 18సం॥-35సం॥లోపు సంప్ర: చిన్నారిలోకం షోరూమ్, హలీవుడ్ బాలీవుడ్ థియేటర్ దగ్గర లక్ష్మీపురం రోడ్, గుంటూరు. ఫోన్ 6300435839

■ నల్లెపల్లి నందు పనిచేయుటకు డేటా ఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ మరియు మినిమమ్ కంప్యూటర్ నాలెడ్జ్. 7013894058, rameshchava6666@gmail.com

■ ప్రముఖ ఇంటర్‌నెట్ సంస్థ, తెనాలి, విజయవాడ, గుంటూరు నందు ఫీల్డ్ వర్క్ చేయుటకు వర్కర్స్ కావలెను. Qul 9th, 10th, ITI, ఇంటర్, జీతం :10వేలు -15వేలు ✆6300950372, 9115456456

■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటివద్దనే ఉండి ఫిటిచేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000- 20,000/- వరకు సంపాదించే అవకాశం. వివరాలకై 6302029437

■ గుంటూరు APSRTC బస్టాండ్ ఎదురు మా షాపులో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qul:10th/ఇంటర్, Age:18-23సం॥ (పురుషులు) టైమ్:9AM-9PM ✆9948809032

■ ప్రముఖ కంపెనీలో ఉద్యోగం చేయుటకు సేల్స్ మేనేజర్స్ మరియు టెలికాలర్స్ కావలెను. పార్ట్‌టైమ్ కూడా కలదు. గృహిణులకు ప్రాధాన్యత. సంప్ర॥ 7013728311

■ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్‌లైఫ్‌లో డిప్యూటీ బ్రాంచ్ మేనేజర్స్, ఇన్సూరెన్స్ మేనేజర్స్, అడ్వైజర్స్ కావలెను. P/F వర్క్ ఫ్రమ్ హోమ్, ఫిక్స్‌డ్ శాలరీ+ఇన్సెంటివ్+కమిషన్, ఉచిత ట్రైనింగ్. 9948839400

■ బార్ & రెస్టారెంట్ నందు పనిచేయుటకు లిక్కర్ బాయ్స్, వెయిటర్స్, సప్లయర్స్, హెల్పర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. రూం+భోజన వసతి సౌకర్యం కలదు✆8143198968, 8578271161

■ Wanted English trainer & Computer trainer in DDUGKY training center, Qual: Degree, Location: Autonagar, inner ring road, Guntur. 6305682324, 8167231234

■ నిరుద్యోగులకి వ్యాపారస్తులకి, గృహిణులకి రిటైర్డ్ ఉద్యోగస్తులకు మంచి ఆదాయాన్ని పొందే గొప్ప సువర్ణ అవకాశం 9100228505

■ ప్రముఖ సంస్థ నందు గుంటూరు పనిచేయుటకు M/F కావలెను. అ: 7th-డిగ్రీ(P/F), వ: 18-35సం॥ జీ: 12,000-30,000 సంప్ర॥ 9866878510, 7013006991

■ Wanted Hindi Teacher with Degree of H.P.T to Teach high school with at least 3yrs.Exp. Shalome E.M School, Shalome Nagar, Gnt. 7386859025

■ గుంటూరు పట్టాభిపురం మసీదు దగ్గర గల హ్యాపీ డెంటల్ క్లినిక్ నందు పనిచేయుటకు చైర్ అసిస్టెంట్ & PRO's (మార్కెటింగ్) కావలెను. 9704370625, 8008491391

■ గుంటూరు V.K కట్రీస్ పాయింట్ నందు జాబ్ చేయుటకు లేడీస్ కావలెను. శాలరీ: 12000 + ఆదివారం సెలవు కలదు. 9392005989, 8919914530

■ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు హౌస్ కీపింగ్ వార్డ్ బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. సెల్ : 9704727202, 8367406999, 8558219475

■ లక్ష్మీపురం మెయిన్‌రోడ్, పాత చైతన్య కాలేజీ ఎదురు, సంప్రదాయ పిండివంటలు స్వీట్ షాప్ నందు పిండివంటలు చేయుటకు మరియు సేల్స్ గర్ల్స్ అనుభవం గల వారు కావలెను. 7396424082

■ Lady Tele callers & Computer Operators in Educational institution no Targets Salary negotiable Guntur. Ph: 8801416388, 7989401366

■ నేత్ర హోంకేర్ సర్వీసెస్ హైదరాబాదులో పెద్దవారికి, వృద్ధులకు సేవ చేయుటకు బేబికేర్, ఇంటి/ వంటపనికి స్త్రీ/పు॥ కావలెను. జీతం: 16000 - 25000 రూం+భోజనం ఫ్రీ. 9676917002, 9908812806

■ Wanted Female Telecallers for an Educational Consultancy in Lakshmipuram Salary Range:10k to 15k, Qul: Degree. Cont: 9985145353

■ తెనాలిలోని ప్రముఖ దంత వైద్యశాల నందు చైర్‌సైడ్ లేడీ అసిస్టెంట్, వంట మనిషి మరియు ఆయాలు కావలెను. మంచి జీతం ఉ॥8గం॥ - సా॥ 9గం॥లోపు సంప్రదించండి. 08644228103

■ గుంటూరులోని యాపిల్ డెంటల్ క్లినిక్‌లో పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్(జీ:10k) మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్(జీ:15k+ఇన్సెంటివ్స్) కావలెను. సంప్ర॥ 9391582589

■ SWIGGY (స్విగ్గీ)లో డెలివరీ బాయ్స్ కావలెను. P/T జాయినింగ్ బోనస్, రీజాయినింగ్ బోనస్ : 3000, శాలరీ: 18-27వేలు ✆8328232583, 8885556848

■ Bharathi Axa Life Walk in Interview. No field work, A/c Office, Walk in for CRO and Tele callers. Qua: 12 + above, Sal:10000+bonus. Cont: Beside Mee Seva, Phathabhi puram, Guntur, Interview 10 to 6 PM (Saturday-Sunday)✆9100820999

■ గుంటూరు, బాపట్ల, మాచెర్ల, ప్రకాశం జిల్లాలలో టీమ్ వర్క్ చేయుటకు ఫీల్డ్ మేనేజర్లు కావలెను. విద్యార్హత : డిగ్రీ. వయస్సు : 25-35 మధ్య. వివరాలకు సంప్రదించండి : 73873 17264.

■ AP&TS లలో బ్యాంకింగ్ సెక్టార్ నందు పనిచేయుటకు టెలికాలర్స్ M/F ఆఫ్‌డ్రైవర్స్ వెంటనే కావలెను. Q:10th - డిగ్రీ. సం॥ ✆ 79936 79961, 97057 00589.

■ Wanted Female Telecallers Contact: Koritapadu 3rd line, Beside Apollo Pharmacy, Guntur. Mobile: 9652801408, 9390986791

■ Wanted Exp, Dedicated, Hardworker & inspirable teachers to teach Nur - 5th Lady Teachers & 6th - 10th (Subject Teachers), Lady Clerks, DTP & Computer Operator. GKR High School, A.T. Agraharam, Palabhipuram, GNT. Ph : 98850 28725, 94937 65964

■ Wanted Field Collection Executives in Narasaraopet, Chilakaluripet, Sattenapalli, Guntur, Bapatla & Tenali. Experienc Preffered. Salary + Incentives. 99499 72701, 90525 24750, 91829 01559.

■ అంజన్న హోంకేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పు/ నర్సులు కావలెను. జీతం: 20000/- నుండి 28000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ఫోన్ : 9866568882, 9963489861.

■ డాక్టర్ గైనకాలజీ DGO/MS/MD, అర్హత కలిగిన లేడీ డాక్టర్ నిజామాబాద్ కేంద్ర ఆసుపత్రిలో పనిచేయుటకు కావలెను. సంప్ర: డా॥ మోహన్ ఫోన్ : 9676406544.

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ:16K-18K. ఏజెంట్ కమీషన్ 6K. ఫోన్ : 9840258899

■ జనత సూపర్ మార్కెట్‌కు జిల్లాలు, మండలాలు, గ్రామాల వారీగా సెక్యూరిటీ ఇచ్చి బ్రాంచి నడుపుటకు ఆర్థిక స్తోమత గల వారు కావలెను. ఇది ఉద్యోగం కాదు వ్యాపారం 93816 04245

■ బ్రిటీష్ కంపెనీలోకి ఫ్రీ వీసా సౌదికి క్లీనింగ్ హెల్పర్స్, మలేషియాకి డ్రైవర్స్, ఆఫీస బాయ్స్. ఆల్ కేటగిరికి (లేడీస్ & జంట్స్ కావలెను. ✆ : 74160 28369, 63011 98369

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్‌చేయండి. 8573633520, 90696 33520.

■ Wanted Qualified Maths Teacher in well Reputed School Near Hyderabad. Salary : Negotiable, Contact Cell : 98487 86993

FACULTY TEACHERS

■ English Teachers' Training to get Trained, Certified & Get Highly Paid Jobs in TOP 500 Edu. Inst. Cont.: Ph : 9248481331

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని విశేషంగా పరిశీలించిన పెదప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పాఠశాలల పునఃప్రారంభంలోగా జేవీకే కిట్లు సిద్ధం

గుంటూరు ఎడ్యుకేషన్: పాఠశాలలు పునఃప్రారంభంలోగా జగనన్న విద్యాకానుక స్టూడెంట్ కిట్లను పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తామని డీఈఓ పి.శైలజ తెలిపారు. గుంటూరు నగర, రూరల్ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేసేందుకు అరండల్‌పేటలోని సెయింట్ ఇగ్నేషియస్ గరల్స్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన జేవీకే కిట్ల స్టాక్ పాయింట్‌ను శనివారం పరిశీలించారు. పాఠ్య పుస్తక విభాగం నుంచి వచ్చిన పాఠ్య పుస్తకాలతో పాటు సరఫరాదారుల నుంచి వచ్చిన యూనిఫాం, బ్యాగులు, బూట్లు ఇతర సామగ్రిని తనిఖీ చేశారు. పూర్తిస్థాయిలో మెటీరియల్ రానుందని, వచ్చిన మెటీరియల్‌ను కిట్లు రూపంలో పాఠశాలలకు పంపేందుకు సిద్ధం చేయిస్తున్నట్లు చెప్పారు. నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా కిట్లను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఆమె వెంట ఎంఈఓ బలిరాం ఉన్నారు.



జేవీకే కిట్ల స్టాక్ పాయింట్‌ను పరిశీలిస్తున్న డీఈఓ శైలజ, ఎంఈఓ బలిరాం

రేపటి నుంచి విద్యార్థులకు శిక్షణ

గుంటూరు ఎడ్యుకేషన్: చిన్నారుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు నిపుణ్ భారత్‌లో భాగంగా ఈనెల 4వ తేదీ నుంచి 6 వరకు ప్రీ-ప్రైమరీ నుంచి 3వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహించాలని డీఈఓ పి.శైలజ శనివారం ఓ ప్రకటనలో కోరారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీకి సంబంధించి కథలు చెప్పడం, పద్య పఠనం, రంగోలి, డిబేట్, పెయింటింగ్, ర్యాలీలు, టీఎల్ఎం ప్రదర్శనతో పాటు పేరెంట్ కమిటీ సమావేశాలను నిర్వహించాలని సూచించారు.

ANDHRA PRADESH STATE WAQF BOARD
(4th & 5th Floor, Imdad Ghar, Waqf Complex, Near Kaleswara Rao Market, Vijayawada

F.No.15/DM & Rent/WG/2019 Date:03-06-2023

కౌలు వేలం ప్రకటన

ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డ్ ఆదేశాల ప్రకారం [illegible] మండలం [illegible] గ్రామ పరిధిలో 2 [illegible] సంబంధించిన సర్వే నెం-156 (విస్తీర్ణం-10ఎ॥-15సెంట్లు), 351/2 (2.81 సెంట్లు) 3 సంవత్సరాల కాలమునకు [illegible] కౌలుకు ఇవ్వబడును. [illegible] రూ.7000/- [illegible] END రూ.10,000 చెల్లించవలెను. [illegible] డి.08-06-2023న వేలం పాటలో పాల్గొనగలరు.

షేక్ ముక్తార్ బాషా, బాపట్ల జిల్లా మరియు గుంటూరు జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్

శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము
వైకుంఠపురం, తెనాలి పట్టణము మరియు మండలము, గుంటూరు జిల్లా

ధర్మకర్తల మండలి దరఖాస్తు నోటీసు

గుంటూరు జిల్లా తెనాలి పట్టణములోని వైకుంఠపురము నందు వేంచేసియున్న శ్రీలక్ష్మీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానమునకు ప్రభుత్వ ఆదేశములు [illegible] శ్రీయుత [illegible] కమీషనరు, దేవాదాయ ధర్మాదాయ శాఖ, గుంటూరు వారి ఉత్తర్వుల ప్రకారము అర్హత కలిగిన అభ్యర్థుల నుండి ట్రస్టుబోర్డు నియామకమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి. 20 రోజులలోపు అనగా ది.23.06.2023లోపు శ్రీ కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయము, వైకుంఠపురం, తెనాలి నందు అందజేయవలసినదిగా కోరడమైనది. మరిన్ని వివరములకు దేవస్థాన కార్యాలయం నందు సంప్రదించగలరు.

శ్రీ స్వామివారి సేవలో... సం/-యం.తిమ్మానాయుడు, కార్యనిర్వహణాధికారి

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ. చిరునామా : 4వ ఫ్లోర్, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520001.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)ల నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు) [illegible] "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & ఎక్కడ ఏది ఉన్నదో అలాగే" పద్ధతిలో తేది:20-06-2023న అమ్మకం చేయబడును [illegible].

ఇ-వేలం తేది&సమయం: 20-06-2023, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు
ధరావత్తు సమర్పించుటకు ఆఖరు తేది: ఇ-వేలం ప్రారంభానికి ముందు వరకు

ఋణగ్రహీతలు / హామీదారులు / సహ ఋణగ్రహీతలు, బకాయి మరియు రిజర్వుధర, ధరావత్తు వివరములు దిగువ తెలుపబడినవి.

1 **ఋణగ్రహీతలు మరియు కో-ఆబ్లిగెంట్స్:** 1. మెస్సర్స్ [illegible] ట్రేడర్స్, ప్రొప్రయిటర్ : శ్రీమతి తియ్యగూర వెంకటరత్నం, డి.నెం. 10-2, [illegible], గుంటూరు - 522005. 2. శ్రీమతి తియ్యగూర వెంకటరత్నం, [illegible] అంకిరెడ్డిపాలెం, గుంటూరు - 522005. 3. శ్రీ తియ్యగూర వేమారెడ్డి, [illegible] అంకిరెడ్డిపాలెం, గుంటూరు - 522005. 4. శ్రీ తియ్యగూర కృష్ణారెడ్డి, [illegible] గుంటూరు - 522005. 5. శ్రీ తియ్యగూర ఉదయ లక్ష్మి నరసింహారెడ్డి, [illegible] అంకిరెడ్డిపాలెం, గుంటూరు - 522005.
బకాయి మొత్తం: తేది.30-09-2019 నాటికి రూ.1,66,96,121.72 పై [illegible] + తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
స్థిరాస్తి వివరములు: [illegible] డాక్యుమెంట్ నెం.5558/2001, తేది.09.09.2001. [illegible]
రిజర్వు ధర: రూ.78,85,000/- ధరావత్తు: రూ.7,88,500/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

2 **ఋణగ్రహీతలు మరియు హామీదారులు:** 1. మెస్సర్స్ [illegible] 2. మెస్సర్స్ [illegible] 3. [illegible] 4. శ్రీమతి చల్లా వెంకటరత్నం, [illegible] 5. శ్రీ షేక్ [illegible]
బకాయి మొత్తం: తేది.01-09-2018 నాటికి రూ.70,73,808/- [illegible] + తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
స్థిరాస్తి వివరములు: ఆస్తి నెం-1: [illegible] 16.221120, 80.050216, డాక్యుమెంట్ నెం.14706/2015-801.66 చ॥గజాలు, డాక్యుమెంట్ నెం.15241/2015-192.15 చ॥గజాలు. [illegible]
రిజర్వు ధర: రూ.68,42,000/- ధరావత్తు: రూ.6,84,200/- బిడ్ పెంపుదల : రూ.10,000/-
ఆస్తి నెం-2: [illegible] 16.156455,79.940230, డాక్యుమెంట్ నెం.16037/2014. [illegible]
రిజర్వు ధర: రూ.47,25,000/- ధరావత్తు: రూ.4,72,500/- బిడ్ పెంపుదల : రూ.10,000/-
ఆస్తి నెం-3: [illegible] 15.408808,79.526202, డాక్యుమెంట్ నెం.3901/2015. [illegible]
రిజర్వు ధర: రూ.1,53,000/- ధరావత్తు: రూ.15,300/- బిడ్ పెంపుదల : రూ.10,000/-
ఆస్తి నెం-4: [illegible] 15.108898,79.526262, డాక్యుమెంట్ నెం.3900/2015. [illegible]
రిజర్వు ధర: రూ..2,28,000/- ధరావత్తు: రూ.22,800/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

3 **ఋణగ్రహీతలు మరియు హామీదారులు:** 1. మెస్సర్స్ శివ కార్తికేయ ఎంటర్‌ప్రైజెస్, [illegible] గుంటూరు - 1.
బకాయి మొత్తం: తేది.31-12-2018 నాటికి రూ.52,82,342.85 పై [illegible] + తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
స్థిరాస్తి వివరములు: ఆస్తి నెం-1: [illegible] సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4677/2011, తేది.16.06.2011. [illegible] కో ఆర్డినేట్స్ : 16.27896, 80.37884
రిజర్వు ధర: రూ.20,00,000/- ధరావత్తు: రూ.2,00,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-
ఆస్తి నెం-2: [illegible] సేల్ డీడ్ డాక్యుమెంట్‌నెం.1251/2005, తేది.23.04.2005. [illegible] కో ఆర్డినేట్స్ : 16.12435, 80.17678
రిజర్వు ధర: రూ.8,70,000/- ధరావత్తు: రూ.87,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

4 **ఋణగ్రహీతలు మరియు హామీదారులు:** 1. మెస్సర్స్ వెంకటేశ్వర [illegible] గుంటూరు - 522003. 2. [illegible]
బకాయి మొత్తం: తేది.24-11-2021 నాటికి రూ.1,44,81,542.50 పై [illegible] + తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
స్థిరాస్తి వివరములు: ఆస్తి నెం-1: [illegible]
రిజర్వు ధర: రూ.23,17,000/- ధరావత్తు: రూ.2,31,700/- బిడ్ పెంపుదల : రూ.10,000/-
ఆస్తి నెం-2: [illegible]
రిజర్వు ధర: రూ.31,32,000/- ధరావత్తు: రూ.3,13,200/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ www.unionbankofindia.co.in నందు చూడగలరు. [illegible] Mail ID : arb.vijayawada@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చును.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)/రూల్ 9(1)ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం ఈ నోటీసు [illegible]

తేది : 03.06.2023 చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ

ఎస్సీ, ఎస్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడితే శంకర్‌నాయక్



ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేస్తున్న కలెక్టర్ శివశంకర్, పక్కన శంకర్‌నాయక్

విజయపురిసౌత్: ఎస్సీ, ఎస్టీల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడితే శంకర్ నాయక్ పేర్కొన్నారు. మాచర్ల మండలంలోని చింతలతండాలో బాధిత కుటుంబాలకు పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్‌తో కలసి శనివారం చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం అనుపు చెంచుకాలనీలో గత ఏడాది సెప్టెంబర్‌లో లైంగిక దాడికి గురై, హత్య చేయబడ్డ ఆశ వర్కర్ సూన్సావత్ నీలాబాయి కుటుంబానికి గతంలో రూ.10లక్షలు చెక్కు అందజేయగా ప్రస్తుతం 2 ఎకరాల భూమితో పాటు 3 సెంట్ల ఇంటి స్థలం పత్రాలను, మృతురాలి కుమార్తె సరస్వతి బాయికి ఆశ వర్కర్ ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేశారు. మార్చిలో నాగార్జున సాగర్ ఎయిర్‌పోర్ట్ వద్ద గొర్రెలు కాస్తున్న చింతలతండాకు చెందిన రమావత్ సైదా నాయక్ పిడుగుపాటుతో మృతిచెందగా ఇదే ఘటనలో 43 గొర్రెలు కూడా మృతి చెందాయి. మృతుడు తండ్రి రతన్‌నాయక్‌కు కలెక్టర్ లక్ష రూపాయల చెక్కు అందజేశారు. ఇటీవల పదో తరగతి పరీక్షలో 555 మార్కులు సాధించిన తండా విద్యార్థి రమావత్ నగేష్‌కు పై చదువుల నిమిత్తం రూ.50వేలు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామంలోని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురావటంతో ఆయన గ్రామంలో తిరిగి రోడ్లు, తాగునీరు సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీటీడబ్ల్యూఓ వరలక్ష్మి, గురజాల ఆర్డీఓ అద్దెయ్య, జెడ్పీటీసీ సభ్యుడు మల్లుస్వామి, స్పెషల్ ఆఫీసర్ గబ్బునాయక్, మాచర్ల తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ కోటేశ్వరరావు, ఎంఈఓ వేముల నాగయ్య, ఆల్ఇండియా బంజరా సేవ సంఘం జిల్లా అధ్యక్షుడు భీమానాయక్, ఉపాధ్యక్షుడు వెంకటేష్ నాయక్, సర్పంచ్ కేతావత్ శ్రీనునాయక్, ఎంపీటీసీ బుజ్జి సీతానాయక్, ఏఈలు సురేంద్ర, బాబ్లునాయక్, రాంబాబు పాల్గొన్నారు.

రేషన్ పంపిణీలో హమాలీల శ్రమ వెలకట్టలేనిది

జాయింట్ కలెక్టర్ రాజకుమారి



హమాలీలకు యూనిఫాం అందజేస్తున్న జేసీ రాజకుమారి

గుంటూరు వెస్ట్: రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో పేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేసే క్రమంలో హమాలీలు చేసే శ్రమ వెలకట్టలేనిదని జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని రేషన్ గోడౌన్ వద్ద హమాలీలకు యూనిఫాం శనివారం పంపిణీ చేశారు. జేసీ మాట్లాడుతూ పొలం నుంచి బియ్యం సేకరించిన దగ్గర్నుంచి పేదవాడికి చేరే వరకు జరిగే మొత్తం ప్రక్రియలో హమాలీల పాత్రం ఎంతో కీలకమన్నారు. విసుగులేకుండా వారు చేసే కాయకష్టం ఎంత చెప్పినా తక్కువేనన్నారు. వీరికి పౌర సరఫరాల శాఖ ఏడాదికి మూడు జతల దుస్తులు, వీటి కుట్టు చార్జీల కింద రూ.1800 అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కుటుంబం కోసం కాయకష్టం చేసే హమాలీలు పిల్లల్ని బాగా చదివించాలని సూచించారు. విద్య మాత్రమే జీవితాల్లో మార్పు తీసుకొస్తుందని పేర్కొన్నారు. హమాలీలు ఆరోగ్యంపైనా దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో అనారోగ్య సమస్యలు అధికంగా కాకుండా కనీస జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. సివిల్ సప్లయిస్ డీఎం జి.లక్ష్మి మాట్లాడుతూ జిల్లాల్లోని 7 ఎంఎల్ఎస్ పాయింట్లలో 118 మంది హమాలీలు పనిచేస్తున్నారన్నారు. యూనిఫాంతో వారికి కొంత వెసులుబాటు ఉంటుందన్నారు. అనంతరం జేసీ, డీఎం లక్ష్మి, డీఎస్ఓ లక్ష్మీనారాయణ రెడ్డి హమాలీలకు యూనిఫాం అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్‌లు సాంబశివరావు, నగేష్ పాల్గొన్నారు.

నదీ ప్రవాహాల గతి మార్పులకు కారణం పర్యావరణమే

అంతర్జాతీయ జియో మార్ఫాలజిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సునీతకుమార్

తాడేపల్లి రూరల్: నదుల ప్రవాహ వేగం, గతి, సుస్థిరత అనేవి ప్రధానంగా పర్యావరణం మీదే ఆధారపడి ఉంటాయని అంతర్జాతీయ జియో మార్ఫాలజిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సునీతకుమార్ అన్నారు. కేఎల్ విశ్వవిద్యాలయంలోని బీఏఐఏఎస్ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ సదస్సు శనివారం ప్రారంభించారు. సదస్సు మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణం కలుషితం కాకుండా ఉంటే జీవ నదుల్లో జలం నిర్మలంగా ఉండి, ఒక స్థిరమైన ప్రవాహ గతి ఉంటుందన్నారు. విషతుల్య పదార్థాలు నదీ జలాల్లో కలవడం వలన నదులు కాలుష్య దుర్గంధాలై ప్రవాహ గతిని మార్చుకుంటూ ఒడిదుడుకులకు లోనవుతున్నాయని చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లోని బలసాని నది ప్రవాహ గతి, సుస్థిరత, పర్యావరణ ప్రభావాలు అనే అంశంపై ఆయన కీలకోపన్యాసం చేశారు. విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ పార్థసారథి వర్మ మాట్లాడుతూ 40 ఏళ్ల నుంచి కేఎల్ వర్సిటీ పర్యావరణం, పచ్చదనానికి అత్యధిక ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. నీటి యాజమాన్య పద్ధతులు, ఎనర్జీ మేనేజ్‌మెంట్, ఎన్విరాన్మెంట్, ఆరోగ్య అంశాల్లో వివిధ రాష్ట్ర, కేంద్ర సంస్థలు ఇచ్చిన అవార్డులే దీనికి నిదర్శనమని చెప్పారు. మూడు రోజుల పాటు ఆన్‌లైన్‌లో వివిధ దేశాలకు చెందిన సుమారు వంద మంది పర్యావరణ పరిశోధకులు, శాస్త్రవేత్తలు వివిధ అంశాలపై ప్రసంగించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎంహెచ్ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, ఆర్ట్స్ విభాగాధిపతి డాక్టర్ కేఎస్ వెంకటేశ్వర కుమార్, ఉప విభాగాధిపతి డాక్టర్ కె.అనిల్‌కుమార్, సదస్సు కన్వీనర్ డాక్టర్ అభిజిత్ సంత్రా, డాక్టర్ సత్య, డాక్టర్ భిజిత్, డాక్టర్ బాలాజీ పాల్గొన్నారు.

నకిలీ నోట్లు చలామణి చేస్తున్న ఇరువురు అరెస్టు

పట్నంబజారు: నకిలీ నోట్లు చలమాణి చేస్తున్న ఇరువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొత్తపేట సీఐ అన్వర్‌బాషా స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం నడికుడి గ్రామానికి చెందిన తమ్మిశెల్లి సాగర్ శనివారం సాయంత్రం నాజ్ సెంటర్‌లో ఎగ్జిబిషన్‌లో ఉన్న ఓషాపులో రూ.500 నకిలీ నోటు మార్చే ప్రయత్నం చేయడంతో ఎగ్జిబిషన్ నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అతని వద్ద నుంచి



వివరాలు వెల్లడిస్తున్న సీఐ అన్వర్‌బాషా, ముసుగులో ఉన్న నిందితులు

69 రూ.500 నకిలీ నోట్లు స్వాధీనం చేసుకున్నారు. రెంటచింతల మండలం రెంటాల గ్రామానికి చెందిన సంకురాత్రి యలమంద తనను నోట్లు మార్చాలని సూచించినట్లు చెప్పడంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అతనిని అదుపులోకి తీసుకుని రూ.500 నకిలీవి 16, రూ.100 నోట్లు 68 స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు మరికొంత మంది నిందితులు పరారీలో ఉన్నట్లు గుర్తించినట్లు సీఐ అన్వర్‌బాషా తెలిపారు. మిగిలిన నిందితుల కోసం ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి గాలిస్తున్నట్లు తెలిపారు.

అరటి.. సాగులో వెరైటీ!

శభాష్ చంద్రశేఖరరెడ్డి!

- నాణ్యతలోనూ, దిగుబడిలో మేటిగా అరటి గెలలు
- చేలోనే రెట్టింపు ధరకు కొనుగోలు చేస్తున్న వ్యాపారులు
- టిష్యూ కల్చర్ మొక్కలు... 90 శాతం 'సేంద్రియం' ఫలితం



ఏపుగా పెరిగిన గెలలతో అరటి చేను

తెనాలి: మట్టిపై ప్రేమ...పైరుపై మమకారంతో సాగు చేసిన రైతుకు పంటల దిగుబడిపై ఢోకా ఉండదు. కుమ్మరి సారెపై మట్టి ఆకృతిని దాల్చినట్టు, రైతు కృషికి తగినట్టుగా నాణ్యమైన పంట చేతికొస్తుంది...చక్కని ఆదాయం సమకూరుతుంది. కొల్లిపర మండల గ్రామం తూములూరు రైతు తియ్యగూర చంద్రశేఖరరెడ్డి ఇందుకో నిదర్శనం. తన చేలో సాగుచేసిన అరటి గెలలు అందరినీ ఆకర్షిస్తున్నాయి. వ్యాపారులు చేలోనే రెట్టింపు ధరకు కొనుగోలు చేస్తున్నారు.

రైతు చంద్రశేఖరరెడ్డి గత 35 ఏళ్లుగా వ్యవసాయం చేస్తున్నారు. మూడెకరాల మాగాణిలో వరి, మొక్కజొన్న, అయిదెకరాల మెట్టలో పసుపు, అరటి, కంద సాగు చేస్తున్నారు. అన్ని పంటల్లోల చక్కని దిగుబడులు సాధిస్తున్నారు. ఈ క్రమంలో 1.10 ఎకరాల మెట్టలో గతేడాది సాగుచేపట్టిన టిష్యూ కల్చర్ అరటిలో గెలలు కోతకొచ్చాయి. సాధారణ కర్పూర అరటి గెలలో 9–10 హస్తాలతో, 150 కాయలు వరకు ఉంటుంటే, చంద్రశేఖరరెడ్డి చేలో అరటి గెలకు 11–12 హస్తాలతో 200 కాయలు వరకు ఉన్నాయి. పైనుంచి దిగువ హస్తం వరకు అన్నీ దాదాపుగా ఒకే సైజులో నాణ్యంగా , ఆరోగ్యంగా కనిపిస్తున్నాయి. ఇన్ని ప్రత్యేకతల కారణంగానే సాధారణ కర్పూర గెల రూ.300 పలుకుతుంటే తన చేలో అరటి గెలల్ని రూ.600 చొప్పున అమ్మగలుగుతున్నారు.

పంటల సాగులో మేలురకం ప్రయోగాలకు ముందుండే చంద్రశేఖరరెడ్డి ఈసారి అనంతపురం జిల్లా నుండి టిష్యూకల్చర్ అరటి మొక్కలను కొనుగోలు చేశారు. ఒక్కో మొక్క రూ.17 కొనుగోలు చేయగా, రవాణా, మొక్క నాటినందుకు కలిపి రూ.20 ధర పడింది. ఎకరాకు కేవలం 800 మొక్కలు మాత్రమే నాటారు. విచక్షణా రహితంగా రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ ఎరువులనే అత్యధికంగా వినియోగించారు. రూ.15 వేల పశువుల ఎరువు, రూ.15 వేల కోళ్ల ఎరువుతోపాటు కొంత ఆముదపు పిండి, పరిమితంగా పొటాష్, డీఏపీ, యూరియా వేశారు. సగటున ఒక్కో మొక్కకు రూ.40 ఎరువుల అందించారు. బిందు సేద్యంతో నీటితడులిచ్చారు.

ప్రస్తుతం కోతకొచ్చిన గెలల్ని వ్యాపారులు చేలోకి వచ్చి ఒక్కో గెల రూ.600 చొప్పున కోసుకెళుతున్నారు. ఎరువులు, కౌలు, ఎదురువాసాలు, తాడు కట్టటం, వడ్డీతో సహా లెక్కగడితే ఎకరాకు రూ.1.60 లక్షల పెట్టుబడి పెట్టారు. ప్రస్తుతం గెలల కొనుగోలుతో ఎకరాకు రూ.4.80 లక్షల ఆదాయం సమకూరుతోంది. పెట్టుబడి ఖర్చులు మినహాయిస్తే కనీసం రూ.3 లక్షల ఆదాయం వస్తుందని చంద్రశేఖరరెడ్డి చెప్పారు. దీనితోపాటు 90 శాతం సేంద్రియ ఎరువులు, 10 శాతం రసాయనాలు మాత్రమే వినియోగిస్తున్న



అరటి చేలో రైతు చంద్రశేఖరరెడ్డి

చంద్రశేఖరరెడ్డికి 'గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీస్' (జీఏపీ) సర్టిఫికెట్‌కు కూడా సంబంధిత సంస్థ సిఫార్సు చేసింది. నిత్యం పంట చేనుకు వెళుతూ మనసు పెట్టి వ్యవసాయం చేస్తే నేలతల్లి ఆశీర్వాదం ఉంటుందనేది చంద్రశేఖరరెడ్డి భావన. ఈ రైతు చేస్తున్న ఆదర్శ వ్యవసాయంతో ఎందరికో స్ఫూర్తి అనటంలో అతిశయోక్తి లేదు.